'రెండు మనసులు కలిసి, రెండు శరీరాలు ఏకమై, 'రెండు సుఖాలు' ఒక్కటై, ఏకమేకమై....వేడి నిట్టూర్పుల, తీయటి అనుభూతుల బిగి కౌగిలిలో అవిశ్రాంత పోరాటం చేస్తూ ఒకరినొకరు గెలిపించుకునే ప్రయత్నంలో నఖక్షతాల అస్త్రాలతో, చుంబన నక్షత్రాల శస్త్రాలతో,శృంగార యుద్ధం చేస్తూ... చిత్రంగా ఇద్దరూ విజేతలే. అయితే ...కోకిల కూజితాల మధురానుభూతుల అనుభవేద్య శృంగారమా...శతమానం భవతి...శతశతాయుష్మాన్‌భవ...''

A

అడల్ట్స్ ఓన్లీ కథ

★★★

''బామ్మా...నా మాట వినవే..'' ప్రపంచంలోని దీనత్వాన్ని మొత్తం తన ముఖంలోకి ట్రాన్స్‌ఫర్ చేసుకుంటూ, బామ్మ ముందు మోకరిల్లి అడిగాడు తనిష్క.

''ఒరే మనవడా...నువ్వే విషయంలో ఏం చెప్పినా విననంతే..హవ్వ...ఎవరైనా వింటే నవ్విపోతారు. మన ఇంటా, వంటా ఇలాంటి చోద్యం ఎరుగుదుమా? అయినా 'కార్యం' సంగతి పెద్దలు చూసుకుంటారు. ఈ ముచ్చట, అచ్చటా

# ఆ మధుర క్షణాలు...

చేయాల్సింది మేము'' అంది బామ్మ తన మాటకు తిరుగులేదన్నట్టు.

''ముచ్చటా, అచ్చటా చేయాల్సింది మీరే...మరి లోపల ఆ ''ముచ్చటా, అచ్చటా'' కూడా మీరే చేస్తారా?'' ఉక్రోషంగా అన్నాడు తనిష్క.

''నీకన్నీ మీ తాత బుద్ధులే వచ్చాయి. పోరా...హాయిగా ఆఫీసుకు వెళ్ళి, వచ్చేటప్పుడు బుట్టెడు మల్లెలు తెచ్చుకో కావాలంటే...రాత్రి పదిన్నరకు మంచి ముహూర్తం'' అంది బామ్మ.

బామ్మ తలను తీసుకెళ్ళి తమిళనాడు అడవుల్లోని వీరప్పన్ స్థావరంలో పాతేసి రావాలన్న కోరికను అతి కష్టమ్మీద అణచుకున్నాడు.

''ఆ వీరప్పన్ ఈ మూడ్రోజులూ నిన్ను కిడ్నాప్ చేసినా బావుండు'' మరోసారి కసిగా అనుకున్నాడు.

అసలు విషయానికి వస్తే...

తనిష్కకు, విభ్రమతో పెళ్ళయింది.

శోభనం ముచ్చట, బంధుమిత్రుల సమక్షంలో ఆ రోజే జరగనుంది. అక్కడే పేచీ వచ్చింది తనిష్కకు.

''అందరికీ చెప్పి, అందరు చూస్తుండగా, అమ్మాయిని గదిలోకి పంపి, తెల్లారి అందరూ తమని చూస్తుంటే సిగ్గుతో చితికిపోం...'' చాలా ఎంబ్రాసింగ్‌గా ఉంది తనిష్కకు.

తనిష్కకు ఈ హంగామా అంతా ఇష్టం లేదు. పది మందికి చెప్పి, పది మందితో మధురమైన తొలిరాత్రి జరుపుకోవడం నచ్చలేదు. హాయిగా ఏ ఫైవ్‌స్టార్ హోటల్‌లోనో, లగ్జరీ సూట్‌లోనో జరుపుకోవాలన్న కోరిక అతనిది. ఈ విషయంలో బామ్మకు, మనవడు తనిష్కకూ వార్ జరిగింది.

''ససేమిరా...'' కుదరదని చెప్పేసింది బామ్మ.

తలపట్టుక్కూచోవటం తనిష్క వంతయింది.

ఈ విషయంలో మౌనప్రేక్షకపాత్ర వహించింది పెళ్ళికూతురు విభ్రమ.

★★★

శోభనం గదిని అలంకరిస్తున్నారు.

బామ్మ ఆ అలంకరణలను పర్యవేక్షిస్తోంది. ఆ రోజు ఆఫీసులో పనిచూసుకుని రాత్రి ఏడులోపు వస్తానని చెప్పి వెళ్ళాడు తనిష్క.


పెళ్ళికూతురు విభ్రమని శోభనపు పెళ్ళికూతురుగా ముస్తాబు చేసే కార్యక్రమం మొదలయింది.

సరిగ్గా అప్పుడే ఆ ఇంట్లో ఫోన్ మోగింది.

బామ్మ రిసీవర్ లిఫ్ట్ చేసింది.

అవతలివైపు చెబుతోన్న విషయం విని, రిసీవర్ జార విడిచింది.

తనిష్కకు యాక్సిడెంట్ అయింది. స్టార్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేసారు.



...చ్చర్ల రజనీశకుంతల

బామ్మ కళ్ళొత్తుకుంది.

తనిష్క తల్లిదండ్రులు టెన్షన్‌గా ఉన్నారు.

విభ్రమ షాక్ తగిలినట్టు ఉండిపోయింది.

డాక్టర్లు ప్రమాదమేమీ లేదని, ఆ రోజు హాస్పిటల్‌లోనే వుండాలని, ఆ రోజంతా అబ్జర్వేషన్‌లో ఉంచి, తెల్లారి డిశ్చార్జి చేస్తామని చెప్పారు.

మనవడి దగ్గర తనే ఉంటానని పట్టుబట్టి, అందర్నీ ఇంటికి పంపించేసింది బామ్మ.

★★★

''అమ్మా...'' రాత్రి ఎనిమిది అవుతుండగా మెల్లిగా కళ్ళు తెరిచి బాధగా పిలిచాడు తనిష్క.

''ఏంట్రా పిచ్చికన్నా...నేను బామ్మని...ఏం కావాల్రా?'' అడిగింది బామ్మ.

''నువ్వెందుకున్నావే బామ్మా...నీకేం చేతనవుతుంది?''

''ఫర్లేదులేరా...! చిన్నప్పుడు నా చేతులతో ఎత్తుకోలేదూ...''

''ఇప్పుడు నన్నెత్తుకుంటే చచ్చి ఛెర్కుంటావే...కాస్త నన్ను లేపవే...'' అన్నాడు. తన బరువంతా బామ్మ మీద వేసి...ఆవాలనే!

''చచ్చాన్రా మనవడా'' అంది బామ్మ.

''చచ్చాన్రా కాదు....యిలానే మరో నాలుగైదుసార్లు లేస్తే, నిజంగా తాతయ్య దగ్గరకెళ్ళావే...నీకు వర్కవుట్ అవ్వదు కానీ వెళ్ళి ఎవరినైనా పంపించవే...'' తనిష్క అన్నాడు.

''మీ నాన్నని పంపించేదా?'' అడిగింది బామ్మ.

''నాన్న వల్ల కూడా కాదు''

''పోనీ మీ అమ్మను పంపేదా?''

''అసహ్యంగా ఉంటుంది. నేను బాత్రూంకి వెళ్లాల్సి వస్తే...అమ్మను తీసుకెళ్తే ఏం బావుంటుంది''

''మరేం చేయన్రా నాయనా...పోనీ మీ అత్తయ్యని. పంపేదా?'' అని అడిగి, మనవడి మొహంలోని సీరియస్‌నెస్ చూసి, ''అదేంట్రా...మొహమేంటి మాడిపోయిన దిబ్బరొట్టెలా పెట్టావు?'' అని అడిగింది.

''లేకపోతే ఏంటే బామ్మా...నీ మనవరాలిని పంపు. అదే నా పెళ్లాన్నే...'' అన్నాడు తల పక్కకు తిప్పుకుని నీరసమైన ఎక్స్‌ప్రెషనిస్తూ

''అమ్మో...ఇంకా కార్యం కాకుండా పంపకూడదురా'' అంది లెంపలు వేసుకుంటూ/

''నీ కార్యాన్ని కాకులు ఎత్తుకుపోను, ఓ పక్కనా నడుం విరిగి నేను చస్తూంటే, ఇప్పుడా సంగతి ఎందుకే...అమ్మో...హబ్బా...''

బామ్మకు అదీ రైటే అనిపించింది. వెంటనే ఇంటికి వెళ్ళి విభ్రమని పంపించింది. శోభనం పెళ్లికూతురి అలంకరణలు తీసేసి, సింపుల్‌గా హాస్పిటల్‌కు వచ్చింది విభ్రమ. ఆ రాత్రి మొగుడికి సేవలు చేయడానికి!

★★★

నగరంలో అతి ఖరీదైన ఆ హాస్పిటల్. ఫైవ్‌స్టార్ హోటల్ రేంజ్‌లో ఉంది. ప్రతీ గదిలో కలర్ టీ.వీ, కేబుల్ కనెక్షన్.

సెంట్రల్ ఏర్‌కండీషన్ సిస్టమ్. ట్వంటీఫోర్ అవర్స్ అందుబాటులో ఉండే డాక్టర్లు! బాత్రూంలో షవర్, బాత్‌టబ్...ఒక్క అనారోగ్యమనే బెంగ తప్ప ఏ బాధా ఉండని భూతల స్వర్గంలా ఉంది.

★★★

భర్తను అడ్మిట్ చేసిన గదిలోకి అడుగుపెట్టి, కెవ్వున అరవబోయి, బలవంతాన ఆ అరుపును ఆపుకుంది విభ్రమ.

బెడ్‌మీద సెలైన్ ఎక్కించుకుంటూ భర్త వుంటాడనుకుంది. కానీ, ఆ గది గెటప్పే మారిపోయింది. ఇంచుమించు సినిమాలోని శోభనం గదిలా ఉంది.

మంచం చుట్టూ మల్లెపూల తెరలు, మంచమ్మీద నాలుగు అంగుళాల మేర మల్లెలు...పరుపులా పరచుకుని వున్నాయి. ఫెర్ఫ్యూమ్ సువాసనలు వెదజల్లుతున్నాయి.

కేవలం నీలిరంగు బల్బు మాత్రమే ఉంది, నీలి హోయలొలికిస్తూ!

హార్ట్‌ని టచ్ చేసే మ్యూజిక్...

## పతి దేవుళ్ళ విచిత్ర ప్రవర్తన

కొంతమంది పతిదేవుళ్ళు చాలా విచిత్రంగా ప్రవర్తిస్తూంటారు. ఇక్కడే కాదు, ఇప్పుడే కాదు. అన్ని దేశాల్లోనూ, సమాజంలో వివాహం అనే ఆచారం ప్రవేశించిన దగ్గర్నుంచీ ఇది కొనసాగుతుంది.

'ఎనిమిదవ హెన్రీ' ఇంగ్లండు దేశపు రాజుల్లో చాలా విచిత్రమైనవాడు. ఇతను వరుసగా ఆరుసార్లు పెళ్లిళ్ళు చేసుకున్నాడు. ఆ తర్వాత ఈ ఆరుగురి భార్యల్లో ఒక ఆమె తల నరికి దారుణమైన హత్యకు పాల్పడ్డాడు.



నెపోలియన్ చక్రవర్తి జోసాఫైన్‌ను ఎంతో ప్రేమించాడు. 'నేను ఒక్క జోసాఫైన్‌ను తప్ప ఎవ్వరినీ ప్రేమించలేదు' అని గర్వంతో చెప్పిన చక్రవర్తి ఆమె నుండి విడాకులు తీసుకున్నాడు. వెంటనే ఫ్రాన్స్ రాజ్యం పోయింది. ఆ తరువాత వివేకం ఉదయించినప్పుడు 'జోసాఫైన్-ఫ్రాన్స్' అని విలపించాడు.

'బెర్నార్డ్ షా' కాంప్‌బెల్‌ను గురించి రాస్తూ 'నిన్ను ఒక కంటితో ఆరాధించి మరో కంటితో చూస్తా' అన్నాడు.

ప్రఖ్యాతిపొందిన 'కార్‌లైల్' భార్యను ఎన్నో తిప్పలు పెట్టాడు. తను రాసేటప్పుడు ఆమెను దగ్గర ఉండకూడదనేవాడు. తన పక్కన కూర్చుని బట్టలు కూడా కుట్టుకోనిచ్చేవాడు కాదు. భార్య పక్కనుంటే చిరాకు కలిగిస్తుందనేవాడు. ఒకరోజున కార్‌లైల్ తీవ్రంగా ఆలోచిస్తూ ఏదో రాసుకుంటున్నాడు. పక్కన భార్య కూర్చుని ఉంది. ఆమె భర్త ముఖం వైపు చూసింది. వెంటనే అతను 'నిశ్శబ్దంగా ఉండలేవూ' అని గట్టిగా అరిచాడు. దానికి ఆమె 'నేను కుట్టడం మానేసాను' అంది. అప్పుడు కార్‌లైల్ 'ఇంకా శ్వాసిస్తూ బ్రతికి ఉన్నావు' అన్నాడు.

కొందరు ప్రముఖులైన పతిదేవుళ్ళు విచిత్ర ప్రవర్తన అలా ఉంది మరి!

-జి.ఎస్

శోభనం పెళ్లికొడుకు గెటప్‌లో తన బెటరాఫ్...తనిష్క.

''వెల్‌కమ్...వెల్‌కమ్ విభ్రమా. '' అన్నాడు రెండుచేతులూ చాచి.

అప్పుడు టైమ్ రాత్రి పదిగంట ఇరవై నిమిషాలు.

★★★

''ఇది...ఇదంతా ఏమిటండీ... అడిగింది విభ్రమ....విభ్రమంగా.

''ఫస్ట్‌నైట్...ఊహూ...స్టార్...ట్...'' అన్నాడు.

''మరి మీకు యాక్సిడెంట్?''

''అదా...పోయిందే...ఇట్స్ గా ...అదంతా ఓ మిడ్‌నైట్ మసాలా స్టోరీకి ప్రీక్వెన్స్లే...''

''అంటే....''

''బామ్మ మనల్ని గంగిరెద్దుల్లా తయారుచేసి, అందర్నీ పిలిచి, బొట్టెట్టి. శోభనం ఏర్పాటుచేయడం నాక్కి ం లేదు. హాయిగా మనిద్దరమే వుండాలి. ఎవరికీ చెప్పనవసరం లేదు. అం కే 'యాక్సిడెంట్' డ్రామా ఆడాను. హోటల్‌లో రూమ్ బుక్‌చేస్తే... ు చావుకి కారణం నేనేనని ఉత్తరం రాసి మరీ చస్తానని వార్నింగిచ్చింది...'

''ఆవిడను బాధపెట్టడం ఇష్టం లేదు. అలా అని అందరిముందూ, అందరి మధ్యా శోభనం జరుపుకో వడం ఇష్టం లేదు. అందుకే ఈ ప్లాన్ వేసాను. నాకు తోడుగా నిన్ను ఎ ానూ పంపించక తప్పదు'

భర్త వుద్దేశం అర్థమవ్వటంతోనే విభ్రమ బుగ్గల్లో సిగ్గు గులాబీ రంగులోకి షిఫ్టయింది.

★★★

రాత్రి పదిన్నర,

విచిత్రంగా ఉంది, మత్తుగా ఉంది, గమ్మత్తుగా ఉంది.

తన ప్రియ వల్లభుడి ముద్దుల ముద్రలే తనకు ప్రాణాధికమైన ఆక్సిజన్.

చాలా సింపుల్‌గా ఉన్నా, అందంగా ఉంది విభ్రమ.

తెల్లటి ఆమె పాదాలు, ఆ పాదాలను చూసి మురిసే వెండి మెట్టెలు....ఎదపై వేలాడే మంగళ సూత్రాలూ...

విభ్రమ పాదాల దగ్గరికి వచ్చాడు తనిష్క. ఆమె పాదాల మీద తన రెండు పెదాలతో టచ్ చేశాడు.

విద్యుత్తు పాదాల్లో నుంచి ప్రవహిస్తోన్న ఫీలింగ్ విభ్రమలో! తన పెదాలను పాదాలుగా చేసాడు. పెదాలు పాదాలతో అడుగులు వేస్తూ ఆపాదమస్తకం పెదాల యాత్ర చేసాడు.

పలుచటి పొట్ట మీద ఓ చుంబన క్షతం, లేత పెదాలపై ఓ ముద్దుల ముద్ర. కన్రెప్పల మీద మరో వెచ్చటి ముద్దు...ఇన్నాళ్లుగా దాచుకున్న ముద్దుల ఖజానాను, ఆమెకు 'నజరానా'గా సమర్పించుకున్నాడు.

★★★

''థ్యాంక్యూ...థ్యాంక్యూ విభ్రమా...సెక్స్ అంటే కేవలం 'కొద్ది నిముషాల శరీరాల రాపిడి' అనే తప్పుడు అభిప్రాయాన్ని, ఓ అందమైన అనుభవం ద్వారా తొలగించావు. రెండు మనసుల మధ్య ఉద్వేగం వూపిరిపోసుకుని ఇంత అద్భుతంగా, విశ్వమంతా పరచుకుని, పిడికెడు గుండెలో నిలిచిపోతుందనుకోలేదు...'' విభ్రమ తలని తన గుండెలపై అన్చుకుని అన్నాడు.

స్టార్ హాస్పిటల్‌లో...అలా వాళ్ళ మొదటిరాత్రి జరిగింది.

★★★

అర్ధరాత్రి పన్నెండూ ముప్పయి,

బాత్రూంలోనుంచి ''అబ్బా...'' అన్న కేక, ''బాబోయ్...'' అన్న మరో కేక వినిపించాయి కంటిన్యూగా.

విభ్రమ కంగారుగా బాత్రూంలోకి పరుగెత్తింది.

లోపల...

షవర్ కింద జలకాలాట ఆడుతోన్న మొగుడ్ని చూసి, ఏదో అనబోయింది. అప్పటికే అతనామెని లాక్కోవడం, షవర్ కింద ఇద్దరూ జలకాలాడ్డం మొదలైంది.

''అబ్బ...బాత్రూంలో ఈ అల్లరేమిటి?'' అన్న ఆమె మాటలు పెదవి దాటక ముందే, బాత్రూమ్‌నే బెడ్రూంగా మార్చేసాడు. తన నైపుణ్యాన్ని చూపిస్తూ తనిష్క.

సన్నటి షవర్ జల్లుల్లో తడుస్తూ తమ 'మలి' సమాగాన్ని జరుపుకున్నారు.

వేకువ ఝాము.

బద్ధకంగా వళ్ళు విరుచుకుని కళ్ళు తెరిచిన విభ్రమకు భర్త కనిపించలేదు. కంగారుగా చుట్టూ చూసిన విభ్రమకు నేలమీద నిద్రపోతున్న భర్త కనిపించాడు. వెంటనే కంగారుగా అతడ్ని తట్టిలేపి,''ఇక్కడ పడుకున్నారేమిటండీ?'' అని అడిగింది.

''అర్ధరాత్రి మద్దెల దరువని...నన్ను మంచమ్మీదినుంచి తన్ని తగిలేసాక...కింద పడ్డప్పుడు నా నడుం ముచ్చటగా మూడోసారి విరిగింది...'' అంటూనే విభ్రమని మీదికి లాక్కున్నాడు.

షరా...మామూలే...తొలిరాత్రి దంపతుల మధ్య ముచ్చట...మళ్ళీ మళ్ళీ చెప్పాలా? ముచ్చటగా మూడవ సమాగమం సంగతి!

★★★

మార్నింగ్ డిశ్చార్జ్ అయి కారులో వెళ్తున్నారు. తనకు హెల్ప్ చేసిన స్టార్ హాస్పిటల్ డాక్టర్ మిత్రుడికి కృతజ్ఞతలు చెప్పి, ఇంటికి బయల్దేరాడు.

''విభ్రమా...ఈ విషయం బామ్మకు చెప్పకు. ఒకే రాత్రి...మూడు రాత్రుల ముచ్చట్లు, మూడు పద్ధతుల్లో...కదూ...'' అన్నాడు కుడిచేత్తో స్టీరింగ్‌ని కంట్రోల్ చేస్తూ ఎడమ చేత్తో విభ్రమని తన దగ్గరకు జరుపుకుంటూ...

★

